RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం





Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

సంపుటి : 11 | సంచిక : 51 | గుంటూరు | గురువారం, ఏప్రిల్ 18, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12

## అణు బాంబుల ధ్వంసం' హామీ..

- రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్
- 'సీపీఎం అధికారంలోకి వస్తే దేశంలోని అణు బాంబులను ధ్వంసం చేస్తామని చెబుతోంది
- పొరుగు దేశాలు పాకిస్తాన్, చైనా న్యూక్లియర్ బాంబులను కలిగి ఉన్నప్పుడు మనం వాటిని వదులుకుంటే ఎలా
- సీపీఎం తీరు దేశ భద్రతతో ఆటలాడినట్లుంది.



## విదేశీ గడ్డపై ఉగ్రవాదుల ఏరివేతలో జోక్యం చేసుకోబోం..

- అమెరికా సంచలన ప్రకటన
- విదేశాల్లో ఉగ్రవాదులను భారత్ మట్టుబెడుతోందంటూ వస్తున్న ఆరోపణలపై వైఖరిని స్పష్టం చేసిన అమెరికా
- భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా చూస్తామని వ్యాఖ్య
- ఇరు దేశాలను చర్చల వైపు ప్రోత్సహిస్తామన్న అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్





# రాబోయేది రామరాజ్యం

- ప్రజావాక్కును శిరసావహించే ప్రజలకు అందిస్తాం"
- రాష్ట్రంలో దేవాలయాల రక్షణకు, పవిత్రతను కాపాడేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తాం
- ఆ 11 సర్వేలు కూటమిదే గెలుపు అని చెబుతున్నాయి
- పండుగ పూట కూడా జనం భారీగా తరలి వచ్చారన్న చంద్రబాబు
- కూటమి విజయానికి ఇదే సంకేతం అని వెల్లడి
- నేను భీమవరం నుంచి వెళ్లిపోవడంతో జగన్ చాలా బాధపడిపోతున్నారు: పవన్ కల్యాణ్ వ్యంగ్యం
- ప్రజాగళం సభలో హాజరైన చంద్రబాబు, పవన్ కల్యాణ్
- నీ ఎమ్మెల్యేలను ఎందుకు బదిలీ చేశావు జగన్ అంటూ పవన్ ఫైర్
- నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడొద్దు అంటూ వ్యాఖ్యలు



పెడన

టీడీపీ అధినేత చంద్రబాబు కృష్ణా జిల్లా పెడనలో నిర్వహించిన ప్రజాగళం సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన జనసేనాని పవన్ కల్యాణ్ ను రియల్ హీరో అని అభివర్ణించారు. టీడీపీ సీనియర్ నేత కొనకళ్ల నారాయణను కూడా అభినందించారు. పొత్తులో భాగంగా బందరు ఎంపీ టికెట్ ను జనసేన తరఫున సిట్టింగ్ ఎంపీ బాలశౌరికి ఇవ్వాలని నిర్ణయించామని, ఒక్క మాట కూడా ఎదురుచెప్పకుండా ఆ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతించిన వ్యక్తి కొనకళ్ల నారాయణ అని చంద్రబాబు కొనియాడారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన బూరగడ్డ వేదవ్యాస్ కు సైతం ఈసారి పొత్తు కారణంగా టికెట్ ఇవ్వలేకపోయామని విచారం వ్యక్తం చేశారు. కానీ వేదవ్యాస్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, రాష్ట్రం బాగు కోసం నేను త్యాగం చేస్తానని చెప్పారని చంద్రబాబు వెల్లడించారు. టీడీపీ, జనసేన కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని, వైసీపీ నేతలు దొంగ ఓట్లు వేసుకునేందుకు వస్తే వారిని -మిగతా3లో

# టైమ్స్ నౌ సర్వేలో 'ఫ్యాన్'దే హవా

- గత ఎన్నికల్లో 22 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయభేరి
- వచ్చే ఎన్నికల్లో కూడా లోక్‌సభ ఎన్నికల్లో ఇదే స్థాయిలో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందని సర్వే
- టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఓటమి బాటలో పయనిస్తోందని స్పష్టం
- టీడీపీ కూటమికి 4-5 స్థానాల వస్తాయని వెల్లడి



విజయవాడ

రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని అన్ని వర్గాల ప్రజలు నిర్ధారణకు వచ్చారు. రాజకీయ విశ్లేషకులు, జాతీయ స్థాయి సర్వే సంస్థలు సైతం ఇదే విషయాన్ని నొక్కి వక్కాణిస్తున్నాయి. గతంలో ఏం చేశామన్నది చెప్పుకోవడానికి ఏమీ లేక, భవిష్యత్‌లో ఫలానా చేస్తామని నమ్మకంగా చెప్పడంలో విశ్వసనీయత లేక టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఓటమి బాటలో పయనిస్తోందని స్పష్టం చేస్తున్నాయి. గత ఎన్నికల్లో 50 శాతం ఓట్లు, 151 శాసనసభ, 22 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయభేరి మోగించింది. వచ్చే ఎన్నికల్లో కూడా లోక్‌సభ ఎన్నికల్లో -వి



## ప్రజలపై నిప్పుల వాన

ఏపీలో ఈ మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. వాతావరణశాఖ హెచ్చరిక
శ్రీకాకుళం జిల్లా కొవిలంలో నిన్న 45.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
నిన్న 88 మండలాల్లో వడగాలులు.. నేడు 46 మండలాల్లో
వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు బయటకు రావొద్దని హెచ్చరికలు

# కూటమి గెలుపే కర్తవ్యంగా కృషి



- జనసేన అభ్యర్థులకు బి ఫారాలు అందజేసిన పవన్..
- జనసేన పార్టీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందించి ప్రమాణం చేయించిన పవన్ కల్యాణ్
- ఏపీలో రేపటి నుంచి నామినేషన్ల పర్వం
- నేడు మంగళగిరిలో పార్టీ కార్యాలయానికి వచ్చిన జనసేన అభ్యర్థులు
- బీ-ఫారాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన పవన్
- పాలకొండ అభ్యర్థికి తప్ప మిగతా అందరికీ బీ-ఫారాలు

